## కనుల పండువగా ట్యాంక్‌బండ్‌పై కొనసాగుతున్న గణపతి నిమజ్జనాలు

**ధర్నాచౌక్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** కనుల పండువగా ట్యాంక్‌బండ్‌పై గణపతి విగ్రహాల నిమజ్జనం గురువారం ఉదయం నుండి ప్రారంభం అయ్యాయి. వేలాదిగా తరలివస్తున్న గణపతి విగ్రహాలతో, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిమజ్జనాలను వీక్షించేందుకు భక్తులతో ట్యాంక్‌బండ్ జన సంద్రోహంగా మారిపోయింది. హుస్సేన్‌సాగర్ నీరు గణపతి విగ్రహాల నిమజ్జనంతో కలుషితం అవుతుందని, హైకోర్టు ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాలు చేయరాదని ఆదేశించటంతో బుధవారం సాయంత్రం వరకు అధికారులు ఏర్పాట్లు చేయలేదు. ప్రభుత్వం ఏర్పాట్లు చేయకపోతే తామే ఏర్పాట్లు చేసి తీరుతామని భాగ్యనగర్ ఉత్సవసమితి, విశ్వహిందూపరిషత్ సభ్యులు హెచ్చరిస్తూ ఆందోళన చేయటంతో ఎట్టకేలకు ప్రభుత్వ అధికారులు స్పందించి, ట్యాంక్‌బండ్‌పై 13 క్రేన్‌లు ఏర్పాటుచేశారు. గురువారం ఉదయం నుండి ట్యాంక్‌బండ్‌పై ప్రారంభం అయిన నిమజ్జనాలలో సాయంత్రం వరకు దాదాపు ఐదువేల విగ్రహాలు నిమజ్జనం కాగా అందులో బాలాపూర్ గణపతి విగ్రహం ఉండటం విశేషం. ఈ నిమజ్జనాలు శుక్రవారం సాయంత్రం వరకు కొనసాగే అవకాశం ఉందని, మొత్తం మీద ట్యాంక్‌బండ్‌పైనే పదివేల వరకు విగ్రహాలు నిమజ్జనం అవుతాయని అధికారులు భావిస్తున్నారు.

అధికారుల ఏర్పాట్లు: భక్తులకు అసౌకర్యం కలుగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. వాటర్‌వర్క్స్ డిపార్ట్‌మెంట్ మంచినీటి ఏర్పాట్లు చేయగా, వైద్య శాఖ అత్యవసర వైద్య శిబిరం ఏర్పాటు చేసింది. ట్రాఫిక్ అధికారులు ముందుగానే ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టటంతో ట్యాంక్‌బండ్‌పై ఎటువంటి తొక్కిసలాట జరగకుండా నిమజ్జనాలు జరుగుతున్నాయి.

**పటిష్టమైన బందోబస్తు:** ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనానికి పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేశారు. నగర పోలీస్‌కమీషనర్ సీవీ ఆనంద్ ఆదేశాల మేరకు ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా గణపతి నవరాత్రుల ముందు నుండే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పీస్ కమిటీ సమావేశాలు ఏర్పాటుచేసి, మండప నిర్వాహకులకు దిశా నిర్దేశం చేసిన విషయం తెలిసినదే. దీనితో ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాలు ప్రశాంతంగా కొనసాగుతూ ఉండటంతో పోలీసులు సైతం ఊపిరిపీల్చుకున్నారు.

హైదరాబాద్ వార్త















# వక్రతుండ మహాకాయ

- వైభవంగా గణేశ్ శోభాయాత్ర
- కిక్కిరిసిన ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్
- కనుల పండువగా గణేష్ నిమజ్జన వేడుకలు
- భారీగా తరలివచ్చిన భక్త జనసందోహం
- అడుగడుగునా హోరెత్తిన యువజనోత్సాహం
- భక్తజన సంద్రమైన సాగరతీరం

**హైదరాబాద్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త**

భాగ్యనగరం భక్తజనసంద్రమైంది..జనజాతరై మెరిసింది.. భక్తిభావమై మురిసింది.. హుస్సేన్ సాగరమై ఉప్పొంగింది..ఉవ్వెత్తున ఎగిసింది.. ఉత్సాహం ఉరకలేసింది...అదుపెరగని సందడైంది.. చిన్నాపెద్ద చిందేసింది..డప్పులతో దరువేసింది.. ఆటైంది..పాటైంది..ఆనందాల బాటైంది. ఆహ్లాదానికి నెలవైంది..ఆధ్యాత్మికతకు కొలువైంది.

హుస్సేన్‌సాగర్ తీరం మహాజన హోరయ్యింది. తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథుడు వచ్చే ఏడాది మళ్లీ వస్తా అంటూ గంగ ఒడికి చేరుకున్నాడు. గురువారం గణేషుడి నిమజ్జనోత్సవాలకు తరలివచ్చిన భారీ భక్తజన సందోహంతో గ్రేటర్ రహదారులు పోటెత్తాయి. అడుగడుగునా ఆనందదోహ్సాహాలు వెల్లువెత్తాయి. నగర వ్యాప్తంగా వస్తున్న బొజ్జగణపయ్యల విగ్రహాలతో ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డు సందడిగా మారాయి. నిమజ్జనానిన తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. "గణపతి బప్పా మోరియా, జై బోలో గణేశ్ మహారాజ్‌కీ జై' అంటూ భక్తజనులు చేసిన నినాదాలతో ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డు పరిసరాలు హోరెత్తాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వైవిధ్యభరితమైన వినాయక మూర్తులతో గురువారం నాటి నిమజ్జనం వేడుకలు కన్నులపండువగా కనిపించాయి. భక్తజనసంద్రమైంది. భక్తుల కేరింతలతో హోరెత్తింది. జైబోలో గణేష్ మహరాజ్‌కీ జై నినాదాలతో మార్మోగింది. వినాయక నిమజ్జన వేడుకలు నగరంలో కనుల పండువగా జరిగాయి. మధ్యాహ్నం 1.30 గంటలకు ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనోత్సవం ముగిసిన తర్వాత నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వినాయకల విగ్రహాలు ట్యాంక్‌బండ్‌కు వచ్చాయి. క్రేన్ నంబర్ 13 దగ్గర బాలాపూర్ గణేశునికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వినాయకుడిని నిమజ్జనం చేశారు. ఉదయం నుంచి దాదాపు 20 కిలోమీటర్లకు పైగా శోభాయాత్ర కొనసాగింది. హుస్సేన్‌సాగర్ గణేష్ నిమజ్జనంతో కోలాహలంగా సాగింది. నవరాత్రులు పూజలందుకున్న వినాయకులను చూసేందుకు ట్యాంక్‌బండ్ పరిసరప్రాంతాలనీన భక్తులతో నిండిపోయింది. వివిధప్రాంతాల నుంచి వచ్చే గణనాథులను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ట్యాంక్‌బండ్‌కు తరలివచ్చారు.దీంతో నగరంలోని అన్ని రహదారులు ట్యాంక్‌బండ్ వైపు మళ్ళాయి. బషీర్‌బాగ్ నుంచి లిబర్టీ, ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్‌రోడ్ ఖైతరాబాద్ ఫ్లైఓవర్ ప్రాంతమంతా కిక్కిరిసిపోయాయి. భజనలు, కీర్తనలు, కోలాటాలతో నగరమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆటు ట్యాంక్‌బండ్ వైపు, ఇటు ఎన్టీఆర్ మార్గ్ వైపు ఏర్పాటు చేసిన 34భారీ క్రేన్‌ల ద్వారా విగ్రహాలను నిమజ్జనం చేశారు. వైవిధ్య భరితమైన విగ్రహాలతో ట్యాంక్‌బండ్ శోభాయమానంగా కనిపించింది. బాలాపూర్ లడ్డూ వేలం ఆలస్యంగా మొదలు కావడంతో పాత బస్తీ నుంచి వచ్చే ప్రధాన యాత్ర కూడా ఆలస్యమైంది. మొత్తంగా ఒకట్రెండు విసాద ఘటనలు మినహా నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

**వెల్లివిరిసిన సంస్కృతి..**

ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన వేడుకలు గురువారం ఉదయం 6.15 గంటలకు ఖైరతాబాద్ నుంచి మొదలై మధ్యాహ్నం 1.28 గంటలకు ఎన్టీఆర్ మార్గ్‌లోని 4వ నంబర్ వద్ద పూర్తయ్యాయి. ఖైరతాబాద్, సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, తెలుగుతల్లి చౌరస్తాల మీదుగా సాగిన శోభాయాత్రను తలికించేందుకు భక్తులు భార్తీ ఎత్తున తరలివచ్చారు. మహాగణపతి విగ్రహంతో సెల్ఫీ తీసుకొనేందుకు జనం పోటీ పడ్డారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒగ్గుడోలు, బోనాల ప్రదర్శనలు, కళాకారల ఆటాపాటలతో తెలంగాణ సంస్కృతి వెల్లివిరిసింది. నిమజ్జనం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో తోపులాట జరిగింది. నిమజ్జనం తరలివెళ్లే సమయంలో నగరవ్యాప్తంగా వర్షం రావడం.. శోభాయాత్రలో విగ్రహాల తరలింపు కూడా ఆలస్యమైంది. అబిడ్స్, సుల్తాన్‌బాజర్, లంగర్‌హౌస్, అత్తాపూర్, సికింద్రాబాద్,రామంతాపూర్, అంబర్‌పేట తదితర ప్రాంతాల నుంచి విగ్రహాలు తరలివచ్చాయి. పది అడుగులు ఆపై ఎత్తు ఉన్న విగ్రహాలను ట్యాంక్‌బండ్‌వైపు మళ్లించారు.పది ఆడుగుల లోపు విగ్రహాలు ఎన్టీఆర్ మార్గ్, పివి మార్గ్‌లో నిమజ్జనం చేశారు. వీటితో పాటు నగరం శివారుల్లోని జలాశయాల్లో నిమజ్జనం కొనసాగింది.

**వెరైటీ గణపతులు..**

వెరైటీ విగ్రహాలు శోభాయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.మూషికవాహనుడై, పద్మనాభుడై, యాదాద్రి ఆలయ అకృతి అలంకృతుడై, తిరుపతి వెంకటేశ్వర దేవస్థానం అలంకరణలో ఏర్పాటు చేసిన మండపాలు, విగ్రహాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మరోవైపు పలు విగ్రహాలను కాషాయ జెండాలు, త్రివర్ణ పతాకాలతో అలంకరించారు. వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, జీమెయిల్ వంటి సోషల్ మీడియాను ప్రతిబింబించే విధంగా చిన్న విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి తీసుకొచ్చారు. ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డు ప్రాంతాల్లో యువత సందడి ఎక్కువగా కనిపించింది. మెట్రో రైళ్లు కిటకిటలాడాయి. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ ప్రయాణికుల రాకపోకలతో కిక్కిరిసిపోయింది. నిమజ్జనం సందర్భంగా ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డు, ఎన్టీర్ మార్గ్‌లో చిరువ్యాపారుల అమ్మకాలు జోరుగా సాగాయి.

**వర్షంలో కొనసాగిన శోభాయాత్ర...**

నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.వర్షంలోనే ట్యాంక్ బండ్‌పై వినాయక నిమజ్జనాలు కొనసాగాయి. హుస్సేన్‌సాగర్, ట్యాంక్‌బండ్, బషీర్‌బాగ్, ఎంజేమార్కెట్, హిమాయత్‌నగర్, ఖైరతాబాద్, చిక్కడపల్లి, కూకట్‌పల్లి, నిజాంపేట పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఒక పక్క వర్షం కురుస్తున్నప్పటికీ వినాయక శోభాయాత్రలు కొనసాగుతూనే ఉన్నాయి. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు పెద్ద సంఖ్యలో నిమజ్జనాలు చూసేందుకు తరలివచ్చారు. మరో వైపు అప్పర్ ట్యాంక్‌బండ్‌పై వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా కొనసాగింది. పెద్ద ఎత్తున గణేశుడి నిమజ్జనం జరుగుతున్న నేపథ్యంలో వర్షంలోనే గణనాథులు ఊరేగింపు సాగింది. మరో వైపు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ఆయ హుస్సేన్‌సాగర్‌లో బోటులో తిరిగారు.

**ఎన్టీఆర్ మార్గంలో గందరగోళం..**
**బ్యారికేడ్లను తోసుకొని లోపలికి వచ్చిన జనం...**

ఎన్టీఆర్ మార్గంలో గందరగోళం వాతావరణం నెలకొంది. పోలీసుల బ్యారికేడ్లను తోసుకొని జనం లోపలికి వచ్చారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఖైరతాబాద్ వినాయకున్ని చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. అయితే ఖైరతాబాద్ వినాయకుడు నెమ్మదిగా నిర్వాహకులు కనిపించారు. సచివాలయం ఈస్ట్‌గేట్ వద్దకు ఖైరతాబాద్ మహాగణపతి చేరుకున్నారు. మహా గణపతితో పాటు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఎన్టీఆర్ మార్గ్ మొత్తం భక్తులతో కిటకిటలాడింది. ఇక్కడ పోలీసులు భారీకేడ్లను ఏర్పాటు చేయడంతో జనం తోసేసి లోపలికి పరుగులు తీశారు. దీంతో పోలీసులకు తలనొప్పిగా మారింది.

**నిమజ్జనంలో పోలీసుల డ్యాన్సులు..జనం ఫిదా...**

గణేశ్ నిమజ్జనం సందర్భంగా యువత డ్యాన్సులతో అదరగొట్టారు. అయితే భక్తులతో పాటు పోలీసులు కాలు కదిపారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా భద్రతా ఏర్పాట్లలో పాల్గొన్న పలువురు పోలీసులు ఎంతో ఉత్సాహంతో భక్తులతో కలిసి డ్యాన్సులు చేశారు. ఓ కానిస్టేబుల్ డివైడర్‌పై నిలబడి డీజే సాంగ్స్‌కు స్టెప్పులు వేశారు. గణేశ్ నిమజ్జనోత్సవంలో సదరు కానిస్టేబుల్ డ్యాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కానిస్టేబుల్ డ్యాన్సుకు అక్కడి జనం ఫిదా అయ్యారు. మరికొందరు పోలీసు అధికారులు భక్తులతో కలిసి స్టెప్పులు వేస్తూ ఎంజాయ్ చేశారు. నిత్యం భద్రతా చర్యలో నిమగ్నమయ్యే పోలీసులు ఇలా స్టెప్పులు వేయడంపై భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# భళా బాలాపూర్ గణేష్ లడ్డూ

## వేలంలో అక్షరాలా రూ.27 లక్షలు పలికిన లడ్డూ

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, లడ్డూ వేలం నిర్వహణలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ విదేశాల్లో సైతం విశేష ప్రాచుర్యం పొందిన హైదరాబాద్ నగర శివార్లలోని బాలాపూర్ గణేష్ లడ్డూ ధర ఈ సారి జరిగిన వేలంలో రికార్డు స్థాయిలో పలికింది. తొమిమ్మిది రోజుల పాటు లక్షలాది మంది భక్త జనులు, ఎంతో మంది ప్రముఖులచే పూజలు అందుకున్న బొజ్జ గణపమయ్య చేతిలో లడ్డూకు వేలంలో అక్షరాలా రూ.27 లక్షల ధర వచ్చింది. గత ముప్పయి సంవత్సరాలుగా గ్రామంలో లడ్డూ వేలం నిర్వహిస్తూ తనకంటూ ఓ ప్రత్యేకత చాటుకున్న బాలాపూర్‌లో లడ్డూ ధర ఏయేటి కాయేడు పెరుగుతూ ఇంతింతై వటుడింతై అన్న చందంగా ఈ సారి ఏకంగా కనీవిని ఎరుగని స్థాయిలో రూ.27 లక్షలకు చేరింది. ఈ సారి జరిగిన వేలంలో హైదరాబాద్ శివార్లలోని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పాటిగూడ గ్రామానికి చెందిన రైతు కుటుంబీకుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే దాసరి దయానంద్‌రెడ్డి దక్కించుకున్నాడు. ప్రతిష్టించింది మొదలు నవరాత్రులు పూజలందుకున్న బాలాపూర్ గణేషుడిని అనంత చతుర్ధశి రోజు గురువారం ఉదయమే తుది పూజలు చేసిన గణేష్ ఉత్సవ సమితి వారు నిమజ్జనార్థం అశేష భక్త జనుల సమక్షంలో గ్రామ పురవీధుల్లో భక్తి భజనల మధ్య శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రకు రాష్ట్ర మంత్రి, స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం గ్రామ కూడలిలోని బొడ్రాయి వద్దకు రాగానే విశేష కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జడ్పీ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, గ్రామ ముఖ్యులు కొలన్ శంకర్‌రెడ్డి, యెల్మేటి అమరేందర్‌రెడ్డి, చిగిరింత నర్సింహారెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, రఘునందనాచారిలతో పాటు పలువురి సమక్షంలో గణనాథుని లడ్డూ వేలం వేశారు. వేలం నిర్వాహకుడు వంగేటి లక్ష్మారెడ్డి వేలం ప్రక్రియ ప్రారంభించగా లడ్డూ కోసం పలువురు తీవ్రంగా పోటీ పడడంతో వేలంలో ధర నిమిషాల్లో లక్షలకు చేరింది. చివరకు తుర్కయాంజాల్‌కు చెందిన దాసరి దయానంద్‌రెడ్డి అందరి కంటే ఎక్కువగా రూ.27 లక్షలకు పాట పాడి బాలాపూర్ ప్రజల కొంగుబంగారమైన మహిమాన్విత లడ్డూను దక్కించుకున్నారు.

భగవంతుని ఆశీర్వాదంగా భావిస్తున్నా: వేలం విజేత

బాలాపూర్ గణేష్ లడ్డూను వేలంలో పొందడం భగవంతుని ఆశీర్వాదంగా భావిస్తున్నట్లు వేలం విజేత దాసరి దయానంద్‌రెడ్డి తెలిపారు. వేలం అనంతరం లడ్డూను తీసుకున్న ఆయన మాట్లాడుతూ గతంలో రెండు, మూడు సార్లు లడ్డూ కోసం పోటీ పడినా దక్కించుకోలేకపోయాననీ అయితే ఈ సారి మాత్రం గణేషుని ఆశీర్వాదంతో లడ్డూను సొంతం చేసుకున్నానని తెలిపారు. లడ్డూను వేలంలో పొందడం చాలా సంతోషంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు.



బాలాపూర్‌లో అశేష జనవాహిని మధ్య తరలి వెళుతున్న గణేశుడు



వేలంలో లడ్డూను పొందిన దాసరి దయానంద్‌రెడ్డి

# బై బై గణేశా

## సరూర్‌నగర్ చెరువు వద్దకు భారీగా తరలివచ్చిన గణనాథులు

## పటిష్ట బందోబస్త్ మధ్య గణపతి నిమజ్జనాలు



చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనం చేస్తున్న దృశ్యం

ఎల్.బి.నగర్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త: నవరాత్రుల్లో నిత్యపూజలు అందుకున్న గణనాథుడికి భక్తులు బైబై చెప్పారు. నవరాత్రులు పూర్తి కావడంతో గురువారం సరూర్‌నగర్ చెరువుకు నిమజ్జనం నిమిత్తం వేలాది గణనాథులు తరలివచ్చారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వినాయక విగ్రహాలను తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో సరూర్‌నగర్ చెరువులో నిమజ్జనం చేశారు. బుధవారం రాత్రివరకు సుమారు 1800విగ్రహాలు నిమజ్జనమైనట్లు అధికారులు తెలిపారు. కాగా చివరిరోజైనా గురువారం సాయంత్రం వరకు సుమారు 1000కి పైగా విగ్రహాలు నిమర్జనం అయినట్లు అధికారులు వివరించారు. గణేష్ నిమజ్జనానికి ఎటువంటి ఆటంకాలు కలవకుండా పోలీసులు పటిష్ట బందొబస్తును ఏర్పాటు చేశారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో చెరువు వద్ద భారీ క్రేన్లను కూడా ఏర్పాటు చేశారు. నిమజ్జన ప్రాంతంలో పోలీసులు భారీ నిగా ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షణ కూడా జరిపారు. నిమజ్జనం సందర్భంగా పోలీసులు రూట్ మ్యాప్‌ను ఏర్పాటు చేసి ఆ పద్ధతి ద్వారా వినాయక విగ్రహాలను నిమజ్జనానికి వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు. నిమజ్జనం చేస్తున్న క్రమంలో సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో సుమారు అరగంట పాటు వర్షం కురవడంతో భక్తులు కాస్త ఇబ్బంది పడ్డారు. తధానంతరం నిమజ్జన కార్యక్రమం సాఫీగా సాగింది.

## పివిటి మార్కెట్ వద్ద గణపతులకు స్వాగతం




గణపతులకు స్వాగతం పలుకుతున్న భాస్కర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రవీంద్ర

ఎల్.బి.నగర్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త: గణేష్ నిమజ్జనోత్సవాలల్లో భాగంగా వివిధ ప్రాంతాలల్లోని గణేష్ మండపాల నుండి నిమజ్జనానికి తరలి వెళుతున్న గణనాథులకు గణేశ్ నిమజ్జన ఉత్సవ కమిటీ అధ్వర్యంలో కొత్తపేట పివిటి మార్కెట్‌వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదికలో టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ చిలుక ఉపేందర్‌రెడ్డి,ప్రెసిడెంట్ గట్ల రవీద్ర(హైటెక్‌రామ్), ప్రధాన కార్యదర్శి తలాటి రమేష్‌నేత ఆధ్వర్యంలో నిమర్జనానికి వెళ్తున్న గణపతులకు పూలజల్లు కురిపిస్తూ, డప్పు వాయిద్యాలు, సాంస్కృతిక కళారూపాలతో స్వాగతం పలికారు. వేదిక వద్ద వేలాది మంది భక్తులకు ప్రసాదం, మంచినీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లెంకి ధనరాజ్‌గౌడ్, బర్రే రాజ్‌కుమార్,ఏవి.రావు, పి.ఆనంద్, సురేంద్ర కుమార్, కృష్ణారెడ్డి, వినోద్‌కుమార్, అముదా శ్రీకాంత్, రాళ్లబండి హనుమంతరావు, మురళీ, చౌకీ సుమన్, మామిడి రామకృష్ణగౌడ్, శేఖర్‌ముదిరాజ్, వంగాల శ్రీకాంత్‌రెడ్డి, అక్బర్, కళ్యాణ్‌యాదవ్, దినేష్‌సింగ్, నానవాల జ్ఞానేశ్వర్‌యాదవ్, సలీం, బొడ్డుపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథులకు ఘనంగా పూజలు : లచ్చిరెడ్డి



వేలంలో దక్కించుకున్న గణేష్ లడ్డూతో జిఎం సాయికుమార్, ఇడి సురేందర్



గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

వనస్థలిపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : బి.యన్‌రెడ్డినగర్ జె.బి.ఇన్‌ఫ్రా గ్రూప్ కార్యాలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు అనిల్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, సిద్ధార్థరెడ్డి, రవిచంద్రరెడ్డి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో జనరల్ మేనేజర్ సాయికుమార్ 4.81 లక్షలకు పెద్ద లడ్డు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీలకంఠం సురేందర్ 3.40 లక్షలకు చిన్న లడ్డును దక్కించుకున్నారు. మరో కార్యాలయంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోటేశ్వర్‌రెడ్డి 2.10 లక్షలకు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యాదయ్య 1,70 లక్షలకు లడ్డూలను కైవసం చేసుకున్నారు. విశేష పూజలందుకున్న గణేష్ లడ్డు దక్కించుకోవడంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు.

**బి.యన్.రెడ్డినగర్ డివిజన్‌లో...** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొల్పిన గణనాథులను దర్శించి అన్నప్రసాద వితరణలో డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ గణనాథుని ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, సురేశ్, ప్రేమ్‌కుమార్, దుర్గా ప్రసాద్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లడ్డూ వేలాలతోపాటు నిమజ్జనాలు



గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న కౌన్సిలర్ స్వాతి తదితరులు



గణపతి లడ్డూను దక్కించుకున్న జనార్ధన్‌రెడ్డి

తుర్కయంజాల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఏవినగర్ 12వవార్డు ఆరెంజ్ ఏవెన్యూ కాలనీలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్న గణపయ్య లడ్డును, వేలం పాటలో రూ .85 వేల116 రూపాయలకు సనుగొమ్ముల జనార్ధన్‌రెడ్డి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ లడ్డు దక్కించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం నిర్వాహకులు జనార్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులను సత్కరించి లడ్డూ సమర్పించారు. ఈ కార్యక్రమంలో అల్లాడి నవనీత, రాము, రోహిత్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, ప్రణీత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు,

**మునగనూర్ గ్రామంలో...** మునగనూర్ గ్రామంలోని వివిధ కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథులను 15వ వార్డ్ కౌన్సిలర్, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి దర్శించుకుని పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలతోపాటు గణేష్ నిమజ్జనాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 15వవార్డ్ బిఆర్ఎస్ అధ్యక్షుడు దోమలపల్లి శివకుమార్, యాదగిరి, బాబు, వివిధ కాలనీల అధ్యక్షులు, భక్తులు పాల్గొన్నారు.

# కనుల పండువగా శోభాయాత్రలు.. జోరుగా గణేష్ లడ్డూ వేలాలు



మీర్‌పేట్ లడ్డూను 3.51 లక్షలకు దకి ్కంచుకున్న సునీల్‌గౌడ్



రూ.17 లక్షల బడంగ్‌పేట్ లడ్డూతో పెద్దబావి కుటుంబం



బాలాపూర్ గణేష్ శోభాయాత్రలో సబితా ఇంద్రారెడ్డి, చిగిరింత పారిజాత



వేలం నిర్వహిస్తున్న శ్రీవీరాంజనేయ భక్త సమాజం ప్రతినిధులు

సరూర్‌నగర్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: లడ్డూ వేలాల్లో ప్రసిద్ధి చెందిన బాలాపూర్ మండలంలో గణేషుని శోభాయాత్రలు కనుల పండువగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న విఘ్నేశ్వరులను వేలాది మంది భక్త జనుల నీరాజనాల మధ్య ఉత్సవ నిర్వాహకులు నిమజ్జనార్థం తరలించారు. మండలంలోని జిల్లెలగూడ, మీర్‌పేట్, బాలాపూర్, బడంగ్‌పేట్ తదితర గ్రామాల్లో నిమజ్జన శోభాయాత్రలు వైభవంగా జరిగాయి. పలు చోట్ల గణేషుని చేతిలోని లడ్డూలకు వేలాలు నిర్వహించారు. బాలాపూర్‌లో జరిగిన గణేషుని శోభాయాత్రకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిలతో పాటు పలువురు నిమజ్జన ఊరేగింపు యాత్ర, లడ్డూ వేలానికి హాజరయ్యారు.

**రూ.6 లక్షలు పలికిన జిల్లెలగూడ లడ్డూ...** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేషుని చేతిలోని లడ్డూ వేలంలో రూ.6 లక్షలు పలికింది. ఈ లడ్డూను వేలంలో గోపి స్టీల్స్ అధినేత కుటుంబానికి చెందిన కొత్తకాపు రామ్మోహన్‌రెడ్డి-వాణి దంపతులు అందరి కంటే ఎక్కువ పాడి లడ్డూను దక్కించుకున్నారు.

**రూ.3.51 లక్షలు పలికిన మీర్‌పేట్ లడ్డూ...** మీర్‌పేట్‌లోని క్రాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుని చేతిలోని లడ్డూ వేలంలో రూ.3.51 లక్షలు ధర పలికింది. ఈ లడ్డూను వేలంలో పాతూరి సునీల్ గౌడ్ అనే భక్తుడు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, గ్రామ పెద్దలు తీగల కృష్ణారెడ్డి సమక్షంలో ఉత్సవ నిర్వాహకులు ఆయనను సన్మానించి లడ్డూను అందజేశారు.

## తెలంగాణ ఉద్యమకారులకు తన వంతు చేయూత అందిస్తా : బండారి లక్ష్మారెడ్డి



బిఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ప్రసంగిస్తున్న లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఒక్కరికి తన వంతు చేయూత అందిస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు చిలుకానగర్‌లో జరిగిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ టిక్కెట్ కేటాయించారని, పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. పార్టీలో తమకు ప్రాధాన్యత ఇవ్వాలని, తగిన పదవులు రాలేదని, అర్థికంగా నష్టపోయామని, ప్రభుత్వ పథకాలకు చేయూత అందించాలని పలువురు కోరారు. ఉద్యమంలో పాల్గొని నష్టపోయిన వారికి చేయూత అందిస్తానని, బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా చేయూత అందిస్తానని ఆయన పేర్కొన్నారు. పిల్లల చదువుల కోసం కూడా తన సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నెర్థం భాస్కర్‌గౌడ్, నందికొండ శ్రీనివాస్‌రెడ్డి, అంబటి జగదీష్, షేక్ మణెమ్మ, కాసం మహిపాల్‌రెడ్డి, సంధ్య, మురళీ, పల్లె నర్సింగ్‌రావు, కుమారస్వామి, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా రావినారాయణరెడ్డి కాలనీలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు



భగత్‌సింగ్‌కు నివాళ్లర్పిస్తున్న నాయకులు

హయత్‌నగర్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త: దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని వారు రాజకీయాలల్లో కీలకపాత్ర వహించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. భగత్‌సింగ్ 116వ జయంతిని పురస్కరించుకుని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామం రావినారాయణరెడ్డి కాలనీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో పాల్గొని చిన్నతనంలోనే ఆంగ్లేయులను ఎదరించి ఆసువులు బాసిన భగత్‌సింగ్‌ను యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. దుర్వసనాలు, మారకద్రవ్యాలకు దూరంగా ఉంటూ సన్మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్‌నాయక్, నాయకులు వేణుగోపాలచారి, నవనీత, అరుణ, పుల్లయ్య, సైదులు, దేవమ్మ, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## సిఎంఎ ఫలితాలలో మాస్టర్‌మైండ్స్ ప్రతిభ

మలక్‌పేట సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఐసిఎంఎ వారు ప్రకటించిన సిఎంఎ ఇంటర్ ఫలితాలలో మాస్టర్ మైండ్స్ విదాయర్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు బ్రాంచ్ జోనల్ అడ్మిన్ ఇంఛార్జిలు ఎస్ఎం.వలి, ఎస్.వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం.హేమంత్‌కు జాతీయ స్థాయిలో 2వ ర్యాంకు, పి.చంద్రధనుష్‌కు 4వ ర్యాంకు, ఎం.మనస్వినికి 5వ ర్యాంకు, వి.మాన్సికి 21వ ర్యాంకు, ఎస్.వరుణ్‌కు 24వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈ ఫలితాలలో అధిక సంఖ్యలో విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని బ్రాంచ్ ప్రిన్సిపల్ అంజనేయరెడ్డి, పూర్ణలు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు.

## గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ప్రసాదం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

ఎల్.బి.నగర్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త: గణష్ నిమజ్జనం సందర్భంగా వివిధ కార్యక్రమాలలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో పర్యటించారు. సరూర్‌నగర్ చెరువు కట్టమీద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వచ్చిన ప్రజలకు పులిహోర, మంచి నీరు పంపిణీ వివిధ కాలనీలలోని గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జన ఉత్సవాలలో ఎమ్మెల్యే ఉత్సాహంగా పాల్గొని భక్తులతో కలిసి నృత్యం చేశారు.

## ఉప్పల్ పరిధిలో భారీ ఊరేగింపుతో నిమజ్జనానికి తరలిన గణనాధులు



ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి స్వాగత వేదిక వద్ద ఎసిపి శ్రీనివాస్, సిఐ గోవిందరెడ్డి, కార్పొరేటర్ గీత, ఉత్సవ సమితి నేతలు

ఉప్పల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చిలుకానగర్ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణనాథులు భారీ ఊరేగింపు మధ్య నిమజ్జనానికి తరలి వెళ్లాయి. ఉప్పల్ గణేశష్ ఉత్సవ సమితి, భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో భారీ స్వాగత వేదికలు ఏర్పాటు చేశారు. ఉప్పల్ గణేష్ ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల మహేందర్, అధ్యక్షుడు కుదుముల ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షుడు అన్య బాలకృష్ణ ఏమాండ్ల రాంరెడ్డి, వర్కల భుజేందర్‌గౌడ్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, టంటం వీరేష్, ముక్కాల రామకృష్ణ, పంగ రాజేశ్వర్‌రెడ్డి, పంగ మహేందర్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, చెన్నోజుల పవన్‌కుమార్, బాకారం అరుణ్‌కుమార్, ఉత్సవ కమిటి నేతలు బోరంపేట రామరాజు, అరటికాయల వంశీ, గడ్డం పాపిరెడ్డి, నర్సింగోజు నరేష్‌కుమార్ తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్ద జరిగిన కార్యక్రమానికి బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి,మల్కాజిగిరి ఎసిపి ఆకుల శ్రీనివాస్, సిఐ గోవిందరెడ్డి, ట్రాఫిక్ సిఐ నాగుల అశోక్, టిడిపి నేత కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ పలువురు పార్టీల నేతలు పాల్గొని గణనాధులకు పూలు చల్లి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహించారు. జలమండలి అధికారులు మంచినీటి ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి.

## ఈస్ట్ కల్యాణపురిలో శ్రీనివాస కల్యాణం

ఉప్పల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త : శ్రీ వెంకటేశ్వర మహామంత్ర పీఠం ఆధ్వర్యంలో తిరుమల శ్రీవారికి సంకల్పించిన 111 కల్యాణాలలో భాగంగా ఉప్పల్ కల్యాణపురిలో 54వ శ్రీనివాస కల్యాణం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈస్ట్ కల్యాణపురి కాలనీ అధ్యక్షుడు సతీష్‌కుమార్, నాగలక్ష్మి దంపతులు,యోగ చైతన్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కల్యాణోత్సవానికి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఎమ్మెల్సీ రామచందర్‌రావు, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన, సీనియర్ నేతలు గొరిగె కృష్ణ, జి.శ్రీనివాసశర్మ, మహంకాళి లక్ష్మణ్, డి.బాలచందర్, రావుల బాలకృష్ణగౌడ్, కంచర్ల భరత్‌రెడ్డి, బల్వంతచారి, గోనె అంజయ్య, శ్రీకాంత్, రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ లోక కల్యాణం కోసం శ్రీనివాసుని కల్యాణోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. డివిజన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు జి.ఆనంద్‌రెడ్డి రేణుక, టి.రత్నకుమార్ రజిత దంపతులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి తరలిన గణనాధులు



పులిహోర ప్రసాదం పంపిణీ చేస్తున్న సామ సుందర్‌రెడ్డి, సామ స్వప్న తదితరులు




పూజలు నిర్వహిస్తున్న లింగాల హరిగౌడ్ తదితరులు

సైదాబాద్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త: నవరాత్రులపాటు భక్తుల పూజలందుకున్న గణనాధులు గంగమ్మ ఒడికి తరలివెళ్లారు. చంపాపేట, కర్మన్‌ఘాట్, సైదాబాద్ మెయిన్ రోడ్లపై పలు చోట్ల స్వాగత వేదికలు ఏర్పాటు చేసి నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాధులకు ఘనంగా స్వాగతం పలికారు. స్వాగత వేదికల వద్ద త్రాగునీరు, పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. చంపాపేట క్రికెట్ క్లబ్ గణనాధుడి లడ్డూ రూ.3,15,116లకు రామస్వామి కార్తీక్‌రెడ్డి దక్కించుకున్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

**పూజలందుకున్న గణనాధులు...** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్ గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి..

నేరెడ్‌మెట్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: మల్కాజిగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మల్కాజిగిరి సర్కిల్ బి.ఆర్.ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని నేరెడ్‌మెట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేటిఆర్ ఆదేశాలమేరకు బిఆర్ఎస్ గెలుపుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరంచంద్, మహేష్, శివ, రాజు, రాజేష్, సాయిగౌడ్, నవీన్, సుమన్, నారాయణరెడ్డి, రఘుపతి, లోహిత్, రోహిత్, సాయి, సుమన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ డివిజన్‌లో రూ.కోటి 30 లక్షలతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే బేతి



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ చేతన తదితరులు

ఉప్పల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త : హబ్సిగూడ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రూ.కోటి 33లక్షల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ హబ్సిగూడ డివిజన్ పరిధిలోని కామాక్షిపురంలో రూ.34లక్షలతో సిసి రోడ్డు పనులు, మధురానగర్‌లో రూ.30లక్షలతో ప్యాచ్ వర్క్ పనులు, పిప్స్ కళాశాల వద్ద రూ.27 లక్షలతో సిసి రోడ్డు, వీరరాజిరెడ్డి పార్కు వద్ద రూ.27లక్షలతో సిసి రోడ్డు, ఎస్ఆర్ అపార్‌మెంట్ వద్ద రూ.14లక్షలతో జిమ్ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. హబ్సిగూడ డివిజన్ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా పలు కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఇ నాగమణి, ఎఇ సాయికిరణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రాథోడ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు డా.బి.వి.చారి, సీనియర్ నేతలు లేతాకుల రఘుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, చెల్లోజు ఎల్లాచారి, వెంకన్నగౌడ్, భాస్కర్, మహేష్, నారాయణ దాసు, శ్రీనివాస్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యసాధనకై కృషి చేయాలి : ఛైర్మన్



విద్యార్థులకు స్నాతకోత్సవ పత్రాలను అందజేస్తున్న రాజేశ్వర్‌రెడ్డి తదితరులు

మలక్‌పేట సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం కృషి చేయాలని దిల్‌సుక్‌నగర్ ప్రగతి డిగ్రీ కాలేజ్ ఛైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కళాశాలకు సంబంధించి గ్రాడ్యుయేషన్ డే 2023 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వంంఆట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణ చేయాలని కోరారు. అంతకుముందు విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎస్.సీతారాంరెడ్డి, టి.చిన్నారెడ్డి, ఎన్.మంజురెడ్డి, వైస్ ప్రిన్సిపల్ జైచందర్ తదితరులు పాల్గొన్నారు.

## మలక్‌పేటలో ప్రశాంతంగా నిమజ్జన వేడుకలు



నిమజ్జనానికి తరలిస్తున్న సాయిరాఘవేంద్రరావు తదితరులు



లడ్డూ దక్కించుకున్న చౌకి పవన్, రవికుమార్



అన్నదానం నిర్వహిస్తున్న లింగాల హరిగౌడ్, శివకుమార్ తదితరులు



హోంమంత్రి మహమూద్ అలీని సన్మానిస్తున్న ప్రభాకర్‌రెడ్డి తదితరులు

మలక్‌పేట సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : మలక్‌పేటలో నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసాయి. గడ్డిఅన్నారంలో మహేందర్‌రెడ్డి యూత్ అసోసియేషన్‌వద్ద సామ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు హోంమంత్రి మహమూద్ అలీ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో తీగల అజిత్‌రెడ్డి, తీగల సునరితారెడ్డి, చల్లూరి రఘునందన్‌రెడ్డి, అనితా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**సాయిరాఘవేంద్రరావు ఆధ్వర్యంలో...** మూసారాంబాగ్ ఫ్రెండ్స్ కాలనీ వక్రతుండ వినాయక దాండియా గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు సాయి రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో గణనాథుడిడిని మేళతాళాలతో, నృత్యాలతో ఘనంగా నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో శివకుమార్, గోవర్దన్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. **91 వేలు పలికిన లడ్డూ...** ఓల్డ్ మలక్‌పేట సాయి గణేష్ భవన్ వినాయక లడ్డూను రూ. 91 వేలకు చౌకి పవన్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో చౌకి రవికుమార్, చౌకి విజయ్ కుమార్, రాజేష్, ప్రశాంత్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

**భరద్వాజ అపార్ట్‌మెంట్స్ వద్ద...** గడ్డిఅన్నారం భరద్వాజ అపార్ట్‌మెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రాష్ట్ర ఓబిసి మీడియా ఇంఛార్జి లింగాల హరిగౌడ్, శివకుమార్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను దర్శించుకున్న నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి



గణనాదుడిని దర్శించుకుంటున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : నగరంలోని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాదులను నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి,బీఆర్ఎస్ కార్మికవిభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి దర్శించుకున్నారు. తార్నాకలోని లాస్యల్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాదుడిని వారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు విజయ్ లాస్యల్, మే వయోలెట్ లాస్యల్ కుటుంబ సభ్యులు డిప్యూటీ మేయర్‌ను ఘనంగా సత్కరించారు.